ఎలగందల్ టైమ్స్
ప్రతి అక్షరం ప్రజల కోసం..
సంపుటి: 02
సంచిక: 187
| కరీంనగర్ | మంగళవారం 31 డిసెంబర్ 2024 | పేజీలు 6

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సత్వరమే పూర్తి చేయాలి

- పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలి
- పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు
- ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి
- అర్హత ఉన్న వారికి నిరంతర ప్రక్రియగా ఇండ్ల మంజూరు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



5



- బీజేపీలో ఉరకలేసిన ఉత్సాహం
- పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బండి సంజయ్ విజయం
- బీఆర్ఎస్ బేజార్.. నైరాశ్యంలో పార్టీ శ్రేణులు
- పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్టీల సత్తా

2

జ్ఞాపకం-2024

# కాంగ్రెస్‌లో.. ఫుల్ జోష్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

2024 సంవత్సరం కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ నింపింది. పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఫుల్ జోష్ కనిపించింది. ఉమ్మడి జిల్లా నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం ఉరగలేస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూర్, చొప్పదండి, వేములవాడ, పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి, హుస్నాబాద్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి సీటును కాంగ్రెస్ కైవసం చేసుకోగా, కరీంనగర్ రెండో స్థానంలో నిలిచింది. మొత్తానికి కాంగ్రెస్ తన సత్తా చాటుకున్నది. బీజేపీలో ఉత్సాహం ఉరకలేసింది. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై విజయం సాధించారు. బండి సంజయ్ ఫైర్ బ్రాండ్‌గా పేరు సంపాదించుకున్నారు. డేర్ అండ్ డాషింగ్ నేతగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ 5,85,116 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై 3.59,907 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2006 ఉప ఎన్నికల్లో కేసీఆర్ మెజార్టీ 2.01 లక్షలు, 2014 ఎన్నికల్లో వినోద్‌కుమార్‌కు వచ్చిన 2.25 లక్షల మెజార్టీని బండి సంజయ్ బ్రేక్ చేశారు. కాకా వారసుడిగా రాజకీయ అరగ్రేటం చేసిన గడ్డం వంశీకృష్ణ 4,75,587 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్ది గోమాస శ్రీనివాస్‌పై విజయం సాధించారు. రాష్ట్రంలోనే అతి పిన్న వయస్సు గల ఎంపీగా వంశీకృష్ణ రికార్డు సృష్టించారు. కాంగ్రెస్, బీజేపీ ధాటికి బీఆర్ఎస్ బేజార్ అయింది. డీలా పడిపోయింది. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో పటిష్టంగా ఉన్న ఆ పార్టీ ఒకసారి కుదేలైపోయింది. దీంతో ఆ పార్టీ కార్యకర్తలు నైరాశ్యంలో మునిగిపోయారు. పార్టీ అధికారం కోల్పోవడంతో శ్రేణులను పట్టించుకునే వారే కరువయ్యారు.



6

## డయల్ 100కు పెరిగిన ఫిర్యాదులు

- ప్రజలకు అందుబాటులో ఉంటాం
- కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి

కరీంనగర్ కమిషనరేట్ పోలీసులము ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందించుటకు అనుక్షణం పనిచేస్తున్నాము అని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి తెలిపారు. కమిషనరేట్‌లో 2023 సంవత్సరంలో డయల్ 100 ద్వారా 43,815 ఫిర్యాదులు రాగా, ఈ సంవత్సరం డయల్ 100 ద్వారా 46,191 ఫిర్యాదులు రాగా బ్లూ కొట్స్ ద్వారా అట్టి పిర్యాదులకు స్పందించినట్లు చెప్పారు. 2025 సంవత్సరంలో రెగ్యులర్ పోలీసింగ్‌తోపాటు ముఖ్యంగా కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని వెల్లడించారు. విసబుల్ పోలీసింగ్‌కి మరింత ప్రాముఖ్యత పెంచుతామన్నారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని, రౌడీ షీటర్లు, వీధి రౌడీలుగా చలామణి అయ్యే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తామని తెలిపారు.

## రైతుభరోసా లేనట్లేనా?

- యాసంగికైనా భరోసా ఇవ్వాలని డిమాండ్
- మాజీ మేయర్ రవీందర్ సింగ్



5

# కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

- బీజేపీలో ఉరకలేసిన ఉత్సాహం
- పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బండి సంజయ్ విజయం
- బీఆర్ఎస్ బేజార్.. నైరాశ్యంలో పార్టీ శ్రేణులు
- పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్టీల సత్తా

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)


2024 సంవత్సరం కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ నింపింది. పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఫుల్ జోష్ కనిపించింది. ఉమ్మడి జిల్లా నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం ఉరగలేస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూర్, చొప్పదండి, వేములవాడ, పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి, హుస్నాబాద్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి సీటును కాంగ్రెస్ కైవసం చేసుకోగా, కరీంనగర్ రెండో స్థానంలో నిలిచింది. మొత్తానికి కాంగ్రెస్ తన సత్తా చాటుకున్నది. బీజేపీలో ఉత్సాహం ఉరకలేసింది. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై విజయం సాధించారు. బండి సంజయ్ ఫైర్ బ్రాండ్‌గా పేరు సంపాదించుకున్నారు. డేర్ అండ్ డాషింగ్ నేతగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ 5,85,116 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై 3.59,907 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2006 ఉప ఎన్నికల్లో కేసీఆర్ మెజార్టీ 2.01 లక్షలు, 2014 ఎన్నికల్లో వినోద్‌కుమార్‌కు వచ్చిన 2.25 లక్షల మెజార్టీని బండి సంజయ్ బ్రేక్ చేశారు. కాకా వారసుడిగా రాజకీయ అరగ్రేటం చేసిన గడ్డం వంశీకృష్ణ 4,75,587 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌పై విజయం సాధించారు. రాష్ట్రంలోనే అతి పిన్న వయస్సు గల ఎంపీగా వంశీకృష్ణ రికార్డు సృష్టించారు. కాంగ్రెస్, బీజేపీ ధాటికి బీఆర్ఎస్ బేజార్ అయింది. డీలా పడిపోయింది. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో పటిష్టంగా ఉన్న ఆ పార్టీ ఒకసారి కుదేలైపోయింది. దీంతో ఆ పార్టీ కార్యకర్తలు నైరాశ్యంలో మునిగిపోయారు. పార్టీ అధికారం కోల్పోవడంతో శ్రేణులను పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో వారిలో కలవరం మొదలైంది. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అర్వింద్ జగిత్యాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై 1,09,241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## రెండో సారి గెలిచి కేంద్ర మంత్రిగా బండి

పార్లమెంట్ ఎన్నికల్లో రెండోసారి ఎంపీగా గెలిచి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాకా వారసుడిగా తొలిసారి పోటీ చేసిన ఆయన మనవడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి నుంచి గెలుపొందారు. హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తొలిసారి ఎంపీగా మల్కాజిగిరి నుంచి విజయం సాధించారు. ఆయా స్థానాల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితమైంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య, ముఖ్య నాయకుల సవాళ్లు, ప్రతి సవాళ్లు రాజకీయంగా పెను దుమారం రేపాయి. బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం, అసెంబ్లీలో మంత్రి పొన్నం, మాజీ మంత్రి గంగుల మధ్య కొనసాగిన కరీంనగర్ పంచాయతీ, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ ఉమ్మడి జిల్లాలో హీటెక్కింది. సిరిసిల్ల కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ సిగ్నల్స్ ఉమ్మడి జిల్లాను తాకడం రాజకీయ నేతల్లో కలకలం రేపింది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం పూర్తవడంతో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. లోక్‌సభ ఎన్నికల అనంతరం కరీంనగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు బీజేపీలో, కొందరు కాంగ్రెస్‌లో చేరారు. రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్, పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## ప్రత్యేకాధికారుల పాలన..

ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం పూర్తవడంతో ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. అలాగే, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం పూర్తవడంతో పరిషత్‌ల్లో జూలై 4 నుంచి ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి వచ్చింది. బీసీ కులగణన చేపట్టిన తర్వాత స్థానిక సంస్థలకు





ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేయగా.. ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించి, బీసీ సంఘాల నుంచి అభిప్రాయాలు సేకరించింది. మొత్తానికి 2024 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కలిసి రాలేదు. అన్ని ప్రతికూల పరిస్థితులే ఎదురయ్యాయి.

**'ఇక రాష్ట్రంలో కేసీఆర్ అనే విత్తనాన్ని మొలకెత్తనివ్వను.. శపథం చేస్తున్నాను..' అని ఇటీవల వరంగల్‌లో జరిగిన కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి చేస్తుంటే ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. బావ బామ్మర్దులు తోడు దొంగల్లాగా ఊర్ల మీద పడ్డరు.అభివృద్ధి చెయ్యద్దట.. మన ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిద్దమని పరిశ్రమలు తెస్తుంటే బీఆర్ఎస్ వాళ్లకు కడుపు నొస్తున్నది.. ఈ పెద్ద మనిషి కేసీఆర్‌కు బుద్ధి, జ్ఞానం ఉందా.. అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బుద్ధిన్నోడు ఎవరూ ఇలా చేయరని, కేసీఆర్? అనే విత్తనాన్ని మొలకెత్తనివ్వను.. ఇక ఆ పార్టీ పని ఖతం అని సీఎం రేవంత్ శపథం చేశారు.**



# సీఎం కప్ సైక్లింగ్ పోటీలో హృతికేష్‌కు గోల్డ్ మెడల్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీ లకు వివిధ జిల్లాలలో జరిగిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు పాల్గొనడం జరిగింది ఇందులో వివిధ వయస్సు విభాగాలలో బాల బాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీలలో మాస్ స్టార్ట్, టైం ట్రైల్స్, విభాగాలలో అండర్ 16 బాయ్స్ విభాగంలో కరీంనగర్ జిల్లాకు చెందిన వంగల హృతికేష్ అద్భుతమైన ప్రతిభను కనబరిచి మాస్ స్టార్ట్ లో గోల్డ్ మెడల్, టైం ట్రైల్స్ లో గోల్డ్ మెడల్ సాధించి అక్కడికి విచ్చేసిన కోచ్ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు కరీంనగర్ జిల్లాకు మరొక ఆణిముత్యం దొరికిందని అందరూ అభిప్రాయపడ్డారు కరీంనగర్ జిల్లాకు రెండు గోల్డ్ మెడల్స్ ని సైక్లింగ్లో సాధించిపెట్టిన వంగల హృతికేశ్ ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ వై సునీల్ రావు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, డి వై ఎస్ ఓ శ్రీనివాస్, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్ ఉపాధ్యక్షులు ఎస్ రాజయ్య, అరవింద్ బాబు, సహాయ కార్యదర్శులు జగదీశ్వర చారి, రమేష్ తదితరులు అభినందించారు ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలవాలని అందరూ అభిప్రాయపడ్డారు.



## తప్పుడు పత్రాలు ఇచ్చిన ఏవోను సస్పెండ్ చేయాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారిని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కామటి ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ల్యాండ్ పొజిషన్ సర్టిపికెట్   ఇచ్చినా కలెక్టరెట్ ఏవో ను సస్పెండ్ చేయాలి.పద్మనాయక వసతి గృహం, పద్మనాయక పంక్షన్ హాల్స్ ఇచ్చిన ఇంటి నెంబర్లు 2-8-80, 2-8-81 లను రద్దు చేయాలని, అప్పటి తహసీల్దార్ ప్రస్తుత కలెక్టరెట్ ఏవో ఇచ్చిన ల్యాండ్ పొజిషన్ సర్టిపికెట్ ను రద్దు చేయాలనీ ఇవ్వడం జరిగిందని %ూ×ఖీదీ% జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పత్రిక ముకంగా తెలపడం జరిగింది. ప్రజావాణి లో ఇచ్చే పిర్యాదులు, జిల్లా కలెక్టర్ గారు ఇచ్చే అదేశలు క్రింది స్థాయి అధికారులకు పట్టింపు లేదని అన్నారు. ప్రజావానిలో ఇప్పటికే మూడు సార్లు పద్మనాయక పంక్షన్ హాల్ పై పిర్యాదు చేసిన అధికారులు ధనవంతులకు అమ్ముడు పోతున్నారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు కనీసం ఎంక్వారీ కూడా చేయడం లేదని విమర్శించారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు, వసతి గృహానికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పొజిషన్ సర్టిపికెట్ ఇచ్చిన కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ పై సమగ్ర విచారణ చేసి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. 2023 సంవత్సరంలో రెఫరెన్స్




నెం. %దీ%/1211/2022తో తేది: 31-01-2023 నాడు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ సర్క్యులర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి డాక్యుమెంట్ లు లేకుండా పద్మనాయక ఫంక్షన్ హాల్స్, వసతి గృహానికి ఇచ్చిన ఇంటి నెంబర్లు 2-8-80 మరియు 2-8-81 లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వృద్ధుల ఆశ్రమంను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్  కే వెంకటేష్ గారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హెూమ్ ను సందర్శించారు,  వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు మరియు వికలాంగులతో కలిసి ముచ్చటించారు వృద్ధులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని  సూచించారు, స్వాదార్ హెూమ్ లో ఉన్న వారితో మాట్లాడుతూ యవ్వనంలో ఆకర్షణ కు లోనై దానిని ప్రేమ గా భావించి కష్టపడి చదువిస్తున్న  తల్లి తండ్రుల ను ఇబ్బందులకు గురిచేసి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు, విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని అలా తెలియజేయకుండా ఉంటే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఎలాంటి  న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, మరియు స్వాధార్ హెూమ్ లో పండ్లు పంపిణీ చేశారు.

## సమ్మె వల్ల విద్యార్థుల ఇబ్బందులు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి వారి సమ్మెను విరమింపజేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో కోరారు.. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..ఇంచార్జి లచే తాత్కాలిక బోధన,కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని, కేజీబీవీలపై అవగాహన లేని వారిని ఇంచార్జి లుగా నియమిస్తే విద్యార్థులు అన్ని విధాలుగా నష్టపోతారని ఆయన అన్నారు..దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వెంటనే స్పందించి విద్యార్థులు రోడ్లు ఎక్కకుండా చూసుకోవాలన్నారు..అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి హెచ్చరించారు.

## విశాల భారతదేశం అంతటా ఎస్ఎఫ్ఐదే విజయ బావుటా



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎస్ ఆర్ ఆర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది జెండా అవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు గట్టు ఆకాష్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేశారు.దేశంలో పెద్ద విద్యార్థి సంఘం గా ఉండడం ముఖ్య కారణం విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడడమే కారణం ,విద్య వ్యతిరేక విధానాలపై ప్రభుత్వం పైన నిరంతరం పోరాడుతం అని అన్నారు.మరియు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కోరడం జరిగింది. డిగ్రీ కళాశాలలో విద్యాసంస్థలలో ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని విద్యార్థులను గొప్ప స్థాయి తీసుకునే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఏర్పడినప్పటి నుండి విద్యార్థుల కోసం వారి సమస్యల కోసం చదువుతూ పోరాడుతూ చదువుకై పోరాటం నినాదాలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని గొప్ప స్థాయిలో నిలబెడతమని ఆయన అన్నారు..

## గీతా మందిరంలో సోమావతి అమావాస్య వ్రతం..

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:సోమావతి అమావాస్య సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ పార్థసారధి గీతా మందిరంలో సామూహిక సోమావతి అమావాస్య ఉద్యాపన పూజ, అభిషేకం, హెూమము, స్వామివారికి కల్యాణ కార్యక్రమాలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నారాయణ సేవ, గీతా మందిరం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రత్యేక వ్రతం నిర్వహించినట్లు మహిళా భక్తురాలు రాగి కవిత తెలిపారు.

# కాంగ్రెస్ కేరాఫ్ కమీషన్ల సర్కార్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ బిల్లు మంజూరు కావాలన్నా 8 నుండి 14 శాతం కమీషన్లు దండుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ కేబినెట్ లో కొందరు నిజాయితీ మంత్రులున్నారని, వారికి ఈ విషయం ఏ మాత్రం నచ్చడం లేదన్నారు. ఈ కమీషన్లపై కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం నడుస్తోందని, ఎప్పుడైనా ఈ కమీషన్ల భాగోతం బద్దలు కావొచ్చని అన్నారు.. కమీషన్ల మోజులో పడి ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు కప్పం కడుతూ తమ సీటును కాపాడుకోవడానికే కాంగ్రెస్ పాలకులు పరిమితమయ్యారే తప్ప ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు మంజూరు కాక రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు మాజీ సర్పంచులు రోడ్డున పడ్డా రేవంత్ రెడ్డి సర్కార్ కు చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. మాజీ సర్పంచులకు కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ అండగా నిలుస్తోందన్నారు. మాజీ సర్పంచుల పక్షాన అతి త్వరలోనే ఉద్యమిస్తామన్నారు. మధ్యాహ్నం తాజా మాజీ సర్పంచుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు అక్కినపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ "ఈ రాష్ట్రంలో ఎన్నో సమస్యలపై పోరాడి పరిష్కారం చూపిన నాయకుడు బండి సంజయ్. మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తారనే నమ్మకంతో కలిసి వినతి పత్రం సమర్పించాం. మేం ప్రజల కోసం పనులు చేసి అప్పుల పాలైతే... కనీసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఇయాళ రోడ్డున పడ్డాం. అండగా ఉంటానన్న భరోసానిచ్చిన బండి సంజయ్ అన్నకు రుణపడి ఉంటాం..."అని పేర్కొన్నారు. అనంతరం బండి సంజయ్ వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..

# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించినిరసన ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైఅమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ను కించపరిచే అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం హెూం మంత్రి హెూదాకు తగదన్నారు. ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమేనన్నారు.దభారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:వేములవాడ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యరంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా. వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... సోమవారం వేములవాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి మద్దతు కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని అన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని. విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని.. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు ..పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి.. తన వంతుగా చాలాచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు...రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సత్వరమే పూర్తి చేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ సర్వేను పకడ్బందీగా నిర్వహించి.. అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. గతంలో ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా వాటి పరిశీలనకు 623 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 80.77 శాతం సర్వే పూర్తయిందన్నారు. గ్రామాల్లో 87.04 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 55.26 శాతం సర్వే పూర్తయినట్లు వివరించారు. కరీంనగర్ లో సర్వే మరింత వేగవంతం చేయాలని, త్వరగా పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకునే ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు వారీగా పూర్తయిన సర్వే వివరాలను అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు.

**దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి..**

ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ పటేల్ (స్థానిక సంస్థలు) , లక్ష్మీ కిరణ్ ( రెవెన్యూ) మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.
ప్రజావాణిలో మొత్తం 240 వినతులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కు సంబంధించి 38 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి,ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలి..**

జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు.

# రైతులపై ప్రభుత్వం కాంగ్రెస్ చిన్నచూపు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా రైతుభరోసా పథకం జాడేలేదు. ఇప్పటికే వానకాలంలో పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టిన రేవంత్ ప్రభుత్వం.. ఈ రబీ సీజన్‌లోనైనా ఇస్తుందా..? లేదా..? అనే ఆందోళన అన్నదాతలను వెంటాడుతున్నది. ఖరీఫ్‌లో పంటల సాగుకు సర్కారు పెట్టుబడి సాయాన్ని అందించకపోవడంతో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకొచ్చి పంటలను సాగు చేశామని.. అప్పటి అప్పులే ఇంకా తీరలేదని.. కొత్తగా అప్పులు పుట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి రెండు పంటలకు అదునుకు పెట్టుబడి సాయం అందడంతో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పంటలను సాగు చేసుకున్నామని రైతులు పేర్కొంటున్నారు. రేవంత్ సర్కారు.. ఇప్పుడి స్తాం.. అప్పుడిస్తామనే ప్రకటనలు మాని రైతుభరోసా పథకం కింద వెంటనే అన్నదాతలకు పెట్టుబడి సాయాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని రవీందర్ సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ పంట పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టడంతో.. ఈ యాసంగికైనా ఇస్తుందా..? అని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తు న్నారు. వానకాల పంటల సాగుకు రైతులు అప్పులు చేశారు. పంట చేతికొచ్చే సమయానికి వర్షాలతో పంటలు దెబ్బతిని అనుకున్న స్థాయిలో దిగుబడులు రాలేదు. దీనికి తోడు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు ఇస్తుంటే, ఈ ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రూపాయి చెల్లించకపోవడంతో రైతులు మండిపడుతున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.15000 చెల్లించాలని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలిచ్చింది. రైతులను నిలువునా మోసం చేసింది. పంట రుణాల మాఫీ సగం మందికి కూడా కాలేదు. ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా ఇస్తామని ఇవ్వలేదు.

# నిధుల సాధనకై జనవరి 8న ఛలో హైదరాబాద్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ చారి ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ జిల్లా పట్టణంలో జనవరి 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్లని బిసి సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాల నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ గారు మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి సుమారుగా 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కు ఏ విధంగా అయితే స్కాలర్షిప్లు విడుదల చేస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి అని అన్నారు, బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ గారు మాట్లాడుతూ బీసీ గురుకులకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించాలి మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలి, ప్రైవేటు యూనివర్సిటీలలో రిజర్వేషన్లను అమలు చేయాలి,పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలి. హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. అదే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి బీసీ సంక్షేమ,విద్యార్థి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## బీసీ కుల వృత్తులకు చేయూతనివ్వాలి..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు చెందిన కులచేతి వృత్తులు రోజు ,రోజుకు అంతరించి పోతున్నందున ,బీసీ కులాల జీవనోపాధి చాల కష్టంగా మారుచుండెను అని,బీసీ కులాల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలవారికి ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి,అట్టి కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని ఈ రోజు వేములవాడ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో జరిగిన ముఖ్యుల సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు.

## అల్ఫోర్స్ చైర్మన్‌పై చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ కు ఫిర్యాదు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో ఉన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత పైన అయిన విద్యాసంస్థలో చదువుకునే చిన్న పిల్లలతో చట్ట విరుద్ధంగా తనకు సంబంధించిన ప్రైవేటు కార్యక్రమంలో ఎన్నికలలో ఓట్లు వెయ్యాలని ప్రచారం చేస్తూ వాటి సంబంధించిన పోస్టర్లను పిల్లలతో ప్రదర్శన చేయించడం పూర్తిగా బాలల హక్కులకు విరుద్ధం అని చైల్డ్ వెల్ఫేర్ కమీషన్ కు పిర్యాదు ఇవ్వడం జరిగింది. కమీషన్ సభ్యులు కూడ దీని పైన పూర్తి స్థాయి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు.బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ఈనెల ఒకటవ తారీకు నాడు స్థానిక ఎస్ ఆర్ అర్ కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో చిన్న పిల్లలతో డ్యాన్స్ చేయించాడమే కాక వ్యక్తిగత ఎన్నికల ప్రచారం చేయించాడం చట్ట విరుద్ధం అన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించడం అంటే దేశ ప్రజల్ని అవమానించడమే



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ముకుందలాల్ మిశ్రాభవన్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సాక్షాత్తు రాజ్యసభలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వాక్యల పట్ల సిఐటియు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమాలను పిలుపునిస్తూ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం దారుణం. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పడంతో పాటు తన పదవికి నుండి వైదొలగాలని సిఐటియూ డిమాండ్ చేస్తున్నది.మనువాద ధోరణి బట్టలు అయ్యింది.అంబేద్కర్ పేరు ఉచ్చరించడమే నేరమన్నట్లుగా అసహనం ప్రదర్శించి బిజెపి తన వక్రబుద్ధిని ప్రదర్శించుకున్నది.

## డిసెంబర్ 31న ఎల్ ఎండీ మీదకు వెళ్లడం నిషేధం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31 నాడు నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా రేపు అనగా 31 వ తేదీ మంగళవారం సాయంత్రం 06:00 గంటల నుండి జనవరి 01వ తేదీ సోమవారం ఉదయం 05:00 గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన మరియు లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేధించడమైనదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్., సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు.

## కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బిఎంఎస్ నేతలు మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ లో వేల మంది కార్మికులు, ఈఎస్ఐ కార్డుదారులు ఉన్నారని, ఆసుపత్రి ఏర్పాటు తో కార్మికులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో కి వస్తాయని, వివరించారు.

## పెయింటింగ్ జాక్ చైర్మన్‌గా ఆనంద్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిల్డింగ్ పెయింటింగ్ సంఘాల %జేఏసీ% నూతన కార్యవర్గాన్ని సోమవారం కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని జగిత్యాల జిల్లా, సిరిసిల్ల జిల్లా, పెద్దపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ జోన్ ల నుండి భారి సంఖ్యలో బిల్డింగ్ పెయింటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఏకగ్రీవంగా %జేఏసీ% చైర్మన్ గా చాడ ఆనంద్.., అధ్యక్షులుగా అంబాల ప్రభాకర్.. ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నేర నివేదిక



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ కమిషనరేట్ పోలీసులము ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందించుటకు అనుక్షణం పనిచేస్తున్నాము.

**డయల్ 100**

కమిషనరేట్ లో 2023 సంవత్సరంలో డయల్ 100 ద్వారా 43,815 ఫిర్యాదులు రాగా, ఈ సంవత్సరం డయల్ 100 ద్వారా 46,191 ఫిర్యాదులు రాగా బ్లూ కొల్ట్స్ ద్వారా అట్టి పిర్యాదులకు స్పందించాము.

**ఫిర్యాదులు:**

2023 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్లకు కలిపి 14,296 ఫిర్యాదులు అందినవి. 2024 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్లకు కలిపి 18,625 ఫిర్యాదులు అందినవి.

**సీసీసీ ఫిర్యాదులు**

2023 సంవత్సరంలో కమిషనరేట్ కార్యాలయానికి సీసీసీ ద్వారా 1301 ఫిర్యాదులు రాగా, 2024 సంవత్సరంలో కమిషనరేట్ కార్యాలయానికి సిసిసి ద్వారా 3121 ఫిర్యాదులు అందినవి. ఇందులో భూమికి సంబందించిన 57% కాగా, కుటుంబ సంబంధిత 7%, మోసానికి సంబంధించినవి 16% మరియు ఇతరాలు 20% గా ఉన్నవి.

**ఎఫ్.ఐ.ఆర్. ల నమోదు:**

2023 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా 6041 కేసులు నమోదు కాగా, 2024 సంవత్సరంలో 7027 కేసులు నమోదు అయినవి. అయితే మొత్తంగా కమీషనరేట్ వ్యాప్తంగా 7027 (ఎఫ్.ఐ.ఆర్.) కేసులు నమోదు కాగా 5180 విచారణ పూర్తి అయినవి.

**నేరాల విశ్లేషణ:**

ఈ సంవత్సరం ఆర్థిక నేరాలకు సంబంధించి మొత్తం 726 కేసులు నమోదు కాబడి అత్యధికంగా నమోదు అయిఉంది. ఇందులో సైబర్ నేరాలు 46%, భూమికి సంబంధించిన నేరాలు 15%, నగదుకు సంబంధించి 8%, చిట్ఫండ్ సంబంధించి 7%, జాబ్ ఫ్రాడ్ సంబంధించి 5% ఉన్నవి.

1. రాయిటింగ్ (అల్లర్లు/ దొమ్మి) కేసులు 44% తగ్గినవి:కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో రాయిటింగ్ (అల్లర్లు) 25 కేసులు నమోదుకాగా, 2024 లో 14 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే రాయిటింగ్ (అల్లర్లు) కేసులు 44% తగినవి.

2. రాబరీ మరియు డెకాయిటీ (దోపిడి) కేసులు 38% తగ్గినవి: కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో రాబరీ మరియు డెకాయిటీ కలిపి 08 కేసులు నమోదుకాగా, 2024 లో 05 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే రాబరీ మరియు డెకాయిటీ కేసులు 38% తగ్గినవి.

3. హత్యలు 33% తగ్గినవి: కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో 19 హత్య కేసులు నమోదుకాగా, 2024 లో 14 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే హత్యకేసులు 33% తగ్గినవి.

కమీషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాలు 258 కేసులు నమోదుకాగా, 2024 లో 270 కేసులు నమోదయ్యాయి. అయితే 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 114 కేసుల్లో బాధితులు కోల్పోయిన 1.74 కోట్ల రూపాయలు ఫుట్ ఆన్ హోల్డ్ లో ఉంచగలగగా, 2024 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 233 కేసుల్లో బాధితులు కోల్పోయిన 9.87 కోట్ల రూపాయలు ఫుట్ ఆన్ హోల్డ్ లో ఉంచగలిగాము. 2024 సంవత్సరానికి గాను 2.57 కోట్ల రూపాయలు బాధితులకు అప్పగించుటకు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందగా 2023 సంవత్సరానికి గాను 66 లక్షల రూపాయలకు పొందినాము.

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 27 కేసులు నమోదై 120 మంది అరెస్ట్ కాబడి 244 వాహనాలను స్వాధీనం చేసుకోగా, 2024 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 610 కేసులు నమోదై 1198 మంది అరెస్ట్ కాబడి 797 వాహనాలు స్వాధీనం చేసుకోబడినవి.

ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా పలు శాఖల (ట్రాఫిక్, మున్సిపల్ ఆర్ అండ్ బి, ఆర్.టి.సి., హెచ్.కె. ఆర్. రోడ్ వేస్, స్మార్ట్ సిటీ) అధికారులతో కమిషనరేట్ కేంద్రంలో 2024 లో 03 సమన్వయ సమావేశాలు నిర్వహించాము. కరీంనగర్ లోని ఆటో డ్రైవర్ల పూర్తి వివరాలతో కూడిన సమాచారం సేకరించి డేటా బేస్ ఏర్పాటుచేసి పొందుపరిచాము. దీనివలన ఏదేని సంఘటన జరిగిన వెంటనే గుర్తించుటకు వీలుంటుంది. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు భారీ మరియు అతిభారీ వాహనాల అనుమతిని కట్టడి చేసి పరిమితులు విధించి నిర్దిష్ట సమయాలను కేటాయించాము. దీని వలన నగరంలో చాలా వరకు ట్రాఫిక్ సమస్యను నియంత్రించగలుగుతున్నాము. ట్రాఫిక్ సమస్యకు కారణమైన రోడ్డు మరియు ఫుట్ పాత్ ల ఆక్రమణల తొలగింపు కొరకు ఈ సంవత్సరం 50 స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాము. పలు శాఖల అధికారుల సమన్వయముతో నగరంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు గాను 05 జంక్షన్ల వద్ద పూర్తి స్థాయిలో సిగ్నల్స్ వ్యవస్థ ను అందుబాటులోకి తీసుకువచ్చాము. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే భద్రతా చర్యల్లో భాగంగా మరియు సైన్ బోర్డ్స్ ఇతర శాఖల అధికారుల సమన్వయముతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాము.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని రాంనగర్ ప్రాంతంలో పర్యటించి... కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. పలు కాలనీలలో తిరుగుతూ... స్థానిక ప్రజలను సర్వే చేస్తున్నారా లేదా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే చేస్తున్న అధికారులను స్వయంగా కలిసి సర్వే తీరు పై ఆరా తీశారు. ఆప్ లో నమోదు చేస్తున్న వివరాలను స్థానికంగా ఉండి పరిశీలించారు. సర్వే వేగవంతం పై అధికారులను ఆదేశించారు. మరో వైపు పద్మనగర్ లోని పార్కును సందర్శించి... పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సర్వే ఆప్ లో అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంస్థ పరిధిలో 60 శాతం సర్వే పూర్తైందని మిగితా 40 శాతం సత్వరమే పూర్తి చేయాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో సర్వే మరింత వేగవంతంఆదేశించారు.